గొర్రెపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల
- 16 గ్రామాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మల్లాపూర్, ఫిబ్రవరి 21: ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వరంలాంటివని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా 16 గ్రామాల్లో 72 మంది లబ్ధిదారులకు రూ. 72,08,352 విలువైన చెక్కులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. రేగుంటలో క్రీడామైదానం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఆల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ ఎంపీపీ సరోజన, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నగేశ్, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఆర్ఐ సురేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సయ్య పాల్గొన్నారు.

సమ్మక-సారలమ్మ జాతర ప్రారంభం

ధర్మపురి : సమ్మక్కసారలమ్మల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

పెగడపల్లి: సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ధర్మపురి,ఫిబ్రవరి21: ధర్మపురి సమ్మక్కసారలమ్మ గద్దెల వద్ద బుధవారం వన దేవతల జాతర పారంభమైంది. పూజారి వెంకటయ్య సంప్రదాయ పూ జలు నిర్వహించారు. గురువారం సమ్మక్క గద్దె వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని జాతర కమిటీ చైర్మన్ శంకర్‌రాజు తెలిపారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల వద్ద కొలువైన సమ్మక్క-సారలమ్మ జాతర ఘనంగా ప్రారంభమైంది. శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోయరాజుల సమక్షంలో ఈ నెల 24 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో సమ్మక్క-సారలమ్మలను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

వెల్గటూర్, ఫిబ్రవరి 21 : ఎండపల్లి మండలం రాజారాంపల్లి లో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమైంది. కోయ పూజారులు వనం నుంచి సారలమ్మను గద్దెల వద్దరకు తీసుకొచ్చారు. ఏలేటి వంశస్తుల అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. గురువారం సమ్మక్కను గద్దెకు తీసుకురానున్నారు. శుక్రవారం అమ్మవార్లుతో పాటు పడిగిద్దరాజు, జంపన్న భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఉత్సవ కమిటీ చైర్మన్ శైలేందర్‌రెడ్డి తెలిపారు.

మెట్‌పల్లి మార్కెట్‌లో పసుపు ధరలు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 21:మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పసుపు ధర కాస్త తగ్గుముఖం పట్టింది. పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 12,688, కనిష్ఠంగా రూ. 7 వేలు, గోళ (మండ) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 11,211, కనిష్ఠంగా రూ. 5 వేలు, చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 10,333, కనిష్ఠంగా 9,098 ధర పలికింది. మార్కెట్‌లో ఈ నెల 21 వరకు 2202 క్వింటాళ్ల పసుపు క్రయ,విక్రయాలు జరిగాయి. ఈ నెల 20న పసుపు కాడికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 13,555 పలుకగా మరుసటి రోజు రూ. 12,688 పడిపోవడం పసుపు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నది.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మల్లాపూర్, ఫిబ్రవరి 21: ఓబులాపూర్‌కు చెందిన ఆర్ఎంపీ వెంకటేశ్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఆర్ఎంపీ, పీఎంపీ మండల అసోషియేషన్ నాయకులు బాధిత కుటుంబానికి రూ. 10వేలు అందజేశారు. సంఘం మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, ప్రధానకార్యదర్శి ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు కాశీనాథ్, సభ్యులు రమేశ్, సుధాకర్, రాజేందర్, రాజారం, శ్రీనివాస్ ఉన్నారు.

వ్యాసరచన పోటీలో ప్రతిభ

మారుతీనగర్, ఫిబ్రవరి21 : పర్యావరణ పరిరక్షణ అంశంపై సెప్టెంబర్‌లో సత్యసాయిసేవాసంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీలో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న బండి మణిచంద్ జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. వివిధ పోటీల్లో విద్యార్థులు బహుమతులను పొందారన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మారుతీనగర్, ఫిబ్రవరి 21 : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నగర కార్యదర్శి అరవింద్ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం మెట్‌పల్లి పాతబస్టాండ్‌లో రోడ్డు పై బైఠాయించారు. ఇక్కడ ఏబీవీపీ సంయక్త కార్యదర్శి అభివెంకట్, సాయిరాం,ఈశ్వర్, జావేద్, జయంత్, విష్ణోష్, అక్షయ్, విష్ణు, ఓంకార్ పాల్గొన్నారు.

సంకరజాతి పశువులకు టీకాలు

రాయికల్, ఫిబ్రవరి 21 : కిష్టంపేట, సింగరావుపేటలో సంకరజాతి పశువులకు థైలేరియా నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య అధికారి వేణుగోపాల్ రావు, సహాయ సంచాలకుడు నరేశ్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి నరేశ్‌రెడ్డి, సిబ్బంది ఖాలిక్, పోచయ్య, అంజిత్, పాడి రైతులు పాల్గొన్నారు.

రెండో రోజు నరసింహుని ఉత్సవాలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 21 : నల్లగొండ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు హోమం, ఆరాధన, ధ్వజారోహణం, వాహనబలిహరణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్‌చారి, మనోజ్‌చారి, రజినీకాంతచారి, భక్తులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన మున్సిపల్ కమిషనర్

రాయికల్ , ఫిబ్రవరి 21: రాయికల్ మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్ నిజామబాద్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్, బదిలీపై రాయికల్‌కు వచ్చారు. బుధవారం విధుల్లో చేరిన కమిషనర్‌కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గంగమ్మ బోనాలు

రాయికల్, ఫిబ్రవరి 21 : రాయికల్, చెర్ల కొండాపూర్ గంగపుత్ర సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం గంగమ్మతల్లికి మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సొసైటీ అధ్యక్షుడు రవీందర్ యువజన సంఘం అధ్యక్షుడు ధర్మపురి, కౌన్సిలర్ సునీత, మహిళా సొసైటీ అధ్యక్షురాలు లత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం కార్యవర్గం

కొడిమ్యాల, ఫిబ్రవరి 21 : శ్రీరాములపల్లిలో బుధవారం అంబేద్కర్ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నర్సయ్య, కోశాధికారిగా ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ డైరెక్టర్‌గా లక్ష్మీరాజం, గౌరవాధ్యక్షులుగా అంజన్‌కుమార్, లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కోరుట్ల ఎంవీఐగా శ్రీనివాస్

కోరుట్ల, ఫిబ్రవరి 21: కోరుట్ల మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా మునిగళ్ల శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంవీఐగా పని చేసిన రంజిత్‌రెడ్డి మంచిర్యాలకు బదిలీ అయ్యారు. కొత్త గూడెం ఎంవీఐగా పని చేసిన శ్రీనివాస్ కోరుట్ల ఎంవీఐగా బదిలీపై వచ్చారు.

ఆర్ఎంపీ, పీఎంపీ నూతన కార్యవర్గం

జగిత్యాల, ఫిబ్రవరి 21 : జగిత్యాల రూరల్ మండలం ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. నాలుగోసారి అధ్యక్షుడిగా జ్ఞానేశ్వర్, కార్యదర్శిగా మహేందర్, కోశాధికారిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

విద్యార్థులు ర్యాగింగ్ చేయవద్దు

మేడిపల్లి, ఫిబ్రవరి 21 : విద్యార్థులు ర్యాగింగ్ చేయవద్దని ఎస్సై శ్యామ్‌రాజ్ సూచించారు. బుధవారం మేడిపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, డయల్ 100, రోడ్ సేఫ్టీ, షీ టీం, సైబర్ క్రైమ్‌పై ఎస్సై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 21: నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. బండలింగాపూర్‌లో రూ. 8లక్షల ఈజీఎస్ నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను బుధవారం పరిశీలించారు. మాజీ సర్పంచ్ అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అంజిరెడ్డి ఉన్నారు.

'ఐక్యవేదిక' ఉపాధ్యక్షుడిగా రమేశ్

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 21: సమాచార హక్కుచట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా పెగడపల్లి మండలం బతికెపెల్లికి చెందిన న్యాయవాది రాగం రమేశ్ ఎన్నికయ్యారు. బుధవారం జగిత్యాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో వేదిక అధ్యక్షుడు నియామక ఉత్తర్వులు ఇచ్చారు.

ప్రభుత్వ విప్ అడ్లూరి కోలుకోవాలని పూజలు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 21: హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ప్రభుత్వవిప్ లక్ష్మణ్ కుమార్ కోలుకోవాలని బుధవారం పొలాసలోని శ్రీచక్ర లలితామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఆలయ ఫౌండర్ చైర్‌పర్సన్ స్వరూప ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ

కథలాపూర్, ఫిబ్రవరి 21 : తాండ్యాలలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన గంగారెడ్డిని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవా రం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరం గా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్‌మండలాధ్యక్షుడు నాగరాజు, పీసీసీ కార్యవర్గ సభ్యుడు అంజయ్య, జిల్లా కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మంచినీల్ల తిరుపతి S/o. వెంకటయ్య R/o. గ్రామం రామారావుపల్లి మం॥ పాలకుర్తి జిల్లా॥ పెద్దపల్లి గారు "హార్బగేజ్ లోను" నిమిత్తము జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ముత్తంపేట గ్రామంలో సర్వేనెం. 377/A, విస్తీర్ణం: 200.07 చ.గ.లలో నిర్మితమైన గృహము నెం. 10-91/1 గల దానిని నాక్లయింటు HDFC BANK LTD కొండగట్టు బ్రాంచ్ వారికి తనఖాపెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ మంచినీల్ల తిరుపతి గారు ఇట్టి ఇంటి ప్లాటును గుర్రం చిన్న ఓదెలు S/o. తుక్కయ్య R/o. గ్రామం॥ముత్తంపేట మం॥ మల్యాల జిల్లా॥ జగిత్యాల గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.191/2020 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒక ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1660/2004 పోయినదని మంచినీల్ల తిరుపతి గారు తెలిపినారు కావున ఇట్టి డాక్యుమెంటు పై గాని లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో HDFC BANK LTD కొండగట్టు బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, SIGURLA NARESH, R/o. 4-8/1, Bommena Village, Kathlapur Mandal, Jagitial Dist.-505 306, T.S. Changed My Name as CHIGURLA NARESH, S/o. Bakkanna.
NT-311617

WANTED

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సీసీ రోడ్లకు భూమి పూజ

ఇబ్రహీంపట్నం, పిబ్రవరి 21 : ఇబ్రహీంపట్నం, ఎర్దండి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజీత్‌రావు భూమి పూజ చేశారు. ఈజీఎస్ నిధులతో ఇబ్రహీంపట్నంలో 2 సీసీరోడ్లకు రూ.10లక్షలు, ఎర్దండిలో 2 సీసీ రోడ్లకు రూ.10లక్షలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీటీసీ రాధ, రాము లు, రాకేశ్, శ్రీకాంత్, దశరథ్, గంగాధర్, సాగర్, దినేశ్, వెంకటేశ్, శ్రీకాంత్, పవన్, నడిపెన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

మేడిపల్లి, పిబ్రవరి 21 : దమ్మన్నపేట మంచినీటి బావి నుంచి దాసరి మల్లయ్య కొట్టం వరకు ఎఈజీఎస్ నిధులు రూ 5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు పంచాయతీకార్యదర్శి రమ్య బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

సీతారాముల కల్యాణం

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 21 : సంగెం రామలయంలో సీతారాముల కల్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. శనివారం స్వామివారి రథోత్సవం, జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

శ్రీవేంకటేశ్వర స్వామి ..

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 21: జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ రత్నమాల-శంకర్, ఎంపీటీసీ శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

డబ్బుతిమ్మాయిపల్లిలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, ఫిబ్రవరి 21 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం డబ్బుతిమ్మాయిపల్లి, సంద్రల్లపల్లి, కొనాపూర్, సూరంపేట, కొడిమ్యాల, కొండాపూర్, బొల్లెంచెరువు,రామకిష్టాపూర్, చెప్యాల, పూడూర్, నమిలకొండలో ఈజీఎస్ నిధులు రూ.కోటీ 61 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఇక్కడ తహసీల్దార్ రాజమణి, ఎంపీడీవో స్వరూప, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నారాయణగౌడ్ ఉన్నారు.

హిమ్మత్‌రావుపేటను సందర్శించిన వైద్యాధికారులు

కొడిమ్యాల, ఫిబ్రవరి 21 : హిమ్మత్‌రావుపేట గ్రామాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి శ్రీధర్ బృంద సభ్యులు సందర్శించారు. గ్రామంలో ఇప్పటి వరకు క్షయ వ్యాధికి సంబంధించి ఒక్క కేసు లేకపోవడం, గతంలో ఇద్దరు ఉంటే పూర్తిగా నయం కావడంతో క్షయ వ్యాధి రహిత గ్రామంగా ఎంపిక చేసి నివేదిక పంపనునట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి శ్రీని వాస్, సమీయొద్దీన్, ప్రాథమిక వైద్యాధికారి పరమేశ్వరి, హరీశ్, సీహెచ్‌వో రాజశేఖర్, గ్రామ ప్రత్యేకాధికారి హరిప్రసాద్, మాజీ సర్పంచ్ కృష్ణారావు, కార్యదర్శి పావని, శ్రీనివాస్, మనోహన్ ఉన్నారు.

క్రమశిక్షణతో చదవితేనే ఉన్నత శిఖరాలకు చేరుతారు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ, డీఎస్పీ ఉమామహేశ్వరరావు

- జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ

ఇబ్రహీంపట్నం, పిబ్రవరి 21 : విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ పేర్కొన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఐవో, మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

ఎమ్మెల్యేను కలిసిన డీఆర్‌డీవో

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 21 : జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో డీఆర్‌డీవో సంపత్‌రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యేను కలిశారు.

పరామర్శ..

జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ అడువాల జ్యోతీలక్ష్మణ్ తల్లి హనుమల్ల సుగుణ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. బుధవారం కౌన్సిలర్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ నవీన్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్

రాయికల్, ఫిబ్రవరి 21 : రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను జగిత్యాలలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. నూతనంగా విధుల్లో చేరిన కమిషనర్‌ను రాయికల్ కాంగ్రెస్, గోపా సంఘం నాయకులు కలిసి సన్మానించారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ఆలయంలో స్వామివారి పల్లకిని మోస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగాపూర్, ఫిబ్రవరి 21: బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఎమ్మెల్సీ స్వామివారి పల్లకీని మోశారు. ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ పద్మ, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, విండో చైర్మన్ నవీన్‌రావు, ఆలయ చైర్మన్ సామ్రాట్, కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

కల్లెడలో ఎల్లమ్మ బోనాలు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 21: కల్లెడలో బుధవారం ఎల్లమ్మతల్లి బోనాలు నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకోసారి బోనాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అనంతరం తిప్పన్నపేట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ లు చేశారు. గోపాల్‌రావుపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇక్కడ ఎంపీటీసీ పరశురాం, మాజీ సర్పంచ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

కొడిమ్యాల, ఫిబ్రవరి 21 : మండలంలోని పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో స్వరూప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొడిమ్యాల కార్యదర్శి మహేశ్‌ను పెగడపల్లి మండలంలోని పెగడపల్లికి, గంగారాంతాండా కార్యదర్శి అజయ్ చెప్యాలకు, రామకిష్టాపూర్ కార్యదర్శి నవీన్ తిర్మలాపూర్‌కు, తిర్మలాపూర్ కార్యదర్శి కొమురయ్య కొడిమ్యాలకు, చెప్యాల కార్యదర్శి రాజ్‌కిషన్ గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లికి, నాచుపల్లి కార్యదర్శి శేఖర్ పెగడపల్లి మండలం నంచర్లకు, సూరంపేట కార్యదర్శి మహేశ్ రామకిష్టాపూర్‌కు, పెగడపల్లి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ నాచుపల్లికి, గొల్లపల్లి మండలం అబ్బాపూర్ కార్యదర్శి రమేశ్ గంగారాంతాండాకు, పెగడపల్లి మండలం సుద్దపల్లి కార్యదర్శి నదీమ్‌ను సూరంపేటకు బదిలీ చేశారని వెల్లడించారు.

జూనియర్ కళాశాలలో వీడ్కోలు హంగామా

మల్లాపూర్, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఇక్కడ ప్రిన్సిపాల్ ఖాలీక్, అధ్యాపకులు, ఎస్ఐ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరస్తుల నుంచి నగదు రికవరీ

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 21: జగిత్యాల పోలీసులు సైబర్ నేరస్తుల నుంచి రూ. 2.47లక్షలను రికవరీ చేశారు. బుధవారం ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. కొంతకాలం క్రితం జగిత్యాల, మెట్‌పెల్లికి చెందిన ఇద్దరి బ్యాంకు ఖాతాల్లోంచి సైబర్ నేరస్తులు నగదు కొల్లగొట్టారు. వారు వేర్వేరుగా సైబర్ క్రైమ్స్ హెల్ప్‌లైన్ నంబరు 1930 ద్వారా జగిత్యాల, మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన జిల్లా సైబర్ క్రైం టీం నేరస్తులకు చెందిన ఖాతాల ట్రాన్సాక్షన్స్‌ను తనిఖీ చేసి రెండు కేసుల్లో రూ. 2.47 లక్షల నగదును రికవరీ చేశారు. బాధితులు సైబర్ మోసాలకు గురైన తక్షణమే 1930కు లేదా డయల్ 100కు సంప్రదించాలని లేనిచో సైబర్ క్రైమ్స్ వెబ్ సైట్ www. cybercrime .gov.in లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. నగదు రికవరీ చేసిన సైబర్ క్రైమ్స్ జగిత్యాల డీఎస్పీ డీవీ రంగారెడ్డి, ఎస్ఐ డినేష్, సిబ్బందిని అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మల్లాపూర్, ఫిబ్రవరి 21: ధర్మారం శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇసుక రవాణా చేస్తున్న 6 ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 21: ఆత్మనగర్ నుంచి మెట్‌పల్లి పట్టణానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ట్రాక్టర్‌ను ఠాణాకు తరలించినట్లు పేర్కొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 21: అటవీ శాఖ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన ఒకరిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం.. రంగారావుపేట బీట్ పరిధి ఆత్మనగర్ శివారులోని అటవీ భూమిని బ్లేడ్ ట్రాక్టర్ల సహాయంతో చదును చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఫారెస్టు బీట్ అధికారి శివరాజ్ ఘటనా స్థలానికి వెళ్లారు. బ్లేడ్ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, మెట్‌పల్లికి తరలిస్తుండగా, రంగారావుపేటకు చెందిన ట్రాక్టర్ యజమాని సంగెపు జగదీశ్ అడ్డుక